ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలి



ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు, కార్యకర్తలు

● ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

కల్లూరు: నూతన సంవత్సరంలో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి ఆకాంక్షించారు. శనివారం ఎమ్మెల్యే తన స్వగృహంలో అందరి సమక్షంలో భారీ కేక్ కట్ చేసి అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే దంపతులను, తనయుడు కాటసాని శివ నరసింహారెడ్డిని గజమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సుపరిపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని రానున్న ఎన్నికల్లో మళ్లీ ఆశీర్వదించాలన్నారు. పార్టీ శ్రేణులంతా ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు.

ప్రజలు సంతోషంగా జీవించాలి



ఎంపీ సంజీవ్‌కుమార్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి కర్నాటి పుల్లారెడ్డి తదితరులు

● ఎంపీ డాక్టర్ సంజీవ్‌కుమార్

కర్నూలు(సెంట్రల్): 2023 నూతన సంవత్సరంలో ప్రజలందరూ సంతోషంగా..ఆయురారోగ్యాలతో జీవించాలని కర్నూలు ఎంపీ డాక్టర్ సంజీవ్‌కుమార్ ఆకాంక్షించారు. ఆదివారం నూతన సంవత్సర వేడుకలను ఆయన తన కార్యాలయంలో నిర్వహించారు. ముందుగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య కేక్ కట్‌చేశారు. అనంతరం ఆయనకు అధికారులు, పార్టీ నాయకులు, ప్రజలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నూతన సంవత్సరం ప్రజలకు అన్ని విధాలుగా కలిసి రావాలని ఆకాంక్షించారు. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు విస్తృతంగా అవగాహన కలిపించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని నాయకులకు సూచించారు.

నాయకులు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటా



కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్ కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న కార్పొరేటర్లు, పార్టీ నాయకులు

● ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్

కర్నూలు(సెంట్రల్): కొత్త సంవత్సరంలో పార్టీ నాయకులు, కార్యకర్తలకు పూర్తిగా అందుబాటులో ఉండాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నానని, పార్టీ బలోపేతం కోసం అందరూ తనకు సహకారం అందించాలని కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్ కోరారు. ఆదివారం నూతన సంవత్సర వేడుకలను తన నివాసమైన రాయల్ ఫంక్షన్ హాలులో జరుపుకున్నారు. పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పోలీసు, మునిసిపల్, రెవెన్యూ, విద్యుత్, ప్రొహిబిషన్, ఇతర శాఖల అధికారులతోపాటు పట్టణానికి చెందిన పలు విద్యాసంస్థల అధినేతలు, వ్యాపార వేత్తలు కలసి ఎమ్మెల్యేను సన్మానించి కేకులు కట్ చేయించారు. నూతన సంవత్సర క్యాలెండర్లు, డైరీలను ఆవిష్కరించుకున్నారు.

క్లుప్తంగా

ఏఎస్‌ఓ కార్యాలయాలకు ప్రింటర్లు

కర్నూలు(సెంట్రల్): అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్(ఏఎస్‌ఓ)కార్యాలయాలకు ప్రింటర్లు వచ్చాయి. జిల్లాలోని 26 కార్యాలయాలకు 26 ప్రింటర్లను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈక్రమంలో ఆయా మండలాల అధికారులకు ఆదివారం సీపీఓ ఎల్.అప్పలకొండ అందజేశారు.

జాబ్‌మేళా సద్వినియోగం చేసుకోండి



జాబ్‌మేళా పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

కల్లూరు: ఈ నెల 7న ఓర్వకల్లులో నిర్వహించనున్న జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి నిరుద్యోగులకు సూచించారు. ఏపీఎస్ఎస్‌డీసీ, సీడాప్, ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ సంయుక్తంగా ఓర్వకల్లు మండలంలోని మండల మహిళ సమాఖ్య కార్యాలయంలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ నేపథ్యంతో జాబ్‌మేళా పోస్టర్‌ను ఆదివారం ఎమ్మెల్యే కాటసాని తన కార్యాలయంలో ఆవిష్కరించారు. జాబ్‌మేళాలో 15 కంపెనీల్లో ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు జరుగుతాయన్నారు. ఆయా పోస్టులకు పదవ తరగతి నుంచి పీజీ వరకు అర్హతలు ఉన్నా నిరుద్యోగులు htt p@//surl .I i/ef ykz వైబ్‌సైట్ చూడలన్నారు. మరింత సమాచారం కోసం 63003 73877, 75690 68058 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

'హిందువుల మనోభావాలను కించపరిస్తే సహించం'

కర్నూలు కల్చరల్: హిందువుల మనోభావాలను కించపరిస్తే సహించేది లేదని వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు గోరంట్ల రమణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నాస్తికత్వం పేరుతో విద్వేషాలు రెచ్చగొడితే తగిన సమాధానమిస్తామని హెచ్చరించారు. రాజ్యాంగ పితామహుడు అంబేడ్కర్ పేరును వాడుకుంటూ వాక్ స్వాతంత్ర్యాన్ని దుర్వినియోగం చేస్తున్నారని, నాస్తిక సంఘం పేరుతో మతాల మధ్య చిచ్చుపెట్టే వారిని శిక్షించాలని డిమాండ్ చేశారు.

ఇస్కాన్‌లో ప్రత్యేక పూజలు

కర్నూలు కల్చరల్: ఇస్కాన్ వ్యవస్థాపకాచార్య శీల ప్రభు పాద ప్రేమ విందు కార్యక్రమం ఆదివారం భగీరథ కాంప్లెక్స్‌లోని జగన్నాథ మందిరంలో జరిగింది. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. హరే నామ సంకీర్తన జపం యజ్ఞం జరిగింది. ఇస్కాన్ బాధ్యులు రామకృష్ణ ప్రభు సందేశం ఇచ్చారు. భగవద్గీత పఠనం, శ్రవణం చేయాలన్నారు. ఇస్కాన్ భక్తులు పాల్గొన్నారు.

అనాథ పిల్లలకు అన్నదానం

కర్నూలు(హాస్పిటల్): నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కర్నూలు హార్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక జి.పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల సమీపంలోని హోమ్ ఆఫ్ హోప్‌లో అనాథ పిల్లలకు అన్నదానం చేశారు. వారి మధ్య కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ కార్యదర్శి డాక్టర్ పి.చంద్రశేఖర్, వెంకటరాముడు, కేశవరెడ్డి, రమణ, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

నూతనోత్సాహంతో పనిచేద్దాం

● ఘనంగా నూతన సంవత్సర వేడుకలు
● కేకులు కట్ చేసి సంబరాలు చేసుకున్న ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులు

కల్లూరు: నూతన సంవత్సరంలో మరింత నూతనోత్సాహంతో పార్టీ అభివృద్ధి కోసం పనిచేద్దామని వైఎస్సార్‌సీపీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు, నగర మేయర్ బీవై రామయ్య పిలుపునిచ్చారు. ఆదివారం నూతన సంవత్సరం సందర్భంగా మేయర్ క్యాంపు కార్యాలయంలో పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్పొరేటర్లు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, మున్సిపల్ సిబ్బంది, ప్రజా సంఘాల నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ పథకాలు అద్భుతంగా ఉన్నాయని, ఏ ఇంటికి వెళ్లినా పథకాల గురించే మాట్లాడుతున్నారన్నారు. మరో ఏడాదిన్నరలో రానున్న ఎన్నికల్లో మళ్లీ అధికారంలోకి వచ్చేది వైఎస్సార్‌సీపీనే అని ధీమా వ్యక్తం చేశారు. పథకాల గురించి విపక్షాలు ఎంత దుష్ప్రచారం చేసినా రానున్న సార్వత్రిక ఎన్నికల్లో 175 స్థానాల్లో వైఎస్సార్‌సీపీ విజయం సాధిస్తుందని జోస్యం చెప్పారు. మూడు రాజధానుల ఆకాంక్షకు తోడుగా జనం మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డికే పట్టం కడతారన్నారు. ఈ మూడున్నర ఏళ్లలో చేపట్టిన పథకాలు, చేసిన అభివృద్ధి కార్యక్రమాలను పార్టీ నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. నగర అధ్యక్షురాలు సితర నారాయణమ్మ, డిప్యూటీ కమిషనర్ రమాదేవి, అదనపు కమిషనర్ రామలింగేశ్వర్, ఎంహెచ్‌వో విశ్వేశ్వర్‌రెడ్డి, ఎస్‌ఈ శేషసాయి, మేనేజర్ చిన్నరాముడు మేయర్‌కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

ఎంపీ పోచాకు జన్మదిన శుభాకాంక్షలు

కర్నూలు(అగ్రికల్చర్): నంద్యాల పార్లమెంటు సభ్యుడు పోచా బ్రహ్మానందరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలతో పాటు, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఏపీజీఎల్ఐ ఉద్యోగుల సంఘం నేత, ఏపీఎన్‌జీవో అసోషియేషన్ ఉమ్మడి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.రామకృష్ణారెడ్డి, జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకటరెడ్డి తదితరులు ఎంపీని నంద్యాలలోని ఆయన నివాసంలో కలసి సత్కరించారు. ఒకవైపు జన్మదినంతో పాటు మరోవైపు నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవడం పట్ల వారు అభినందలు తెలిపారు. కేక్ కట్ చేసి ఎంపీకి తినిపించారు.

కర్నూలు (అగ్రికల్చర్): నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని వివిధ శాఖల్లో పండుగ కోలాహలం నెలకొంది. ఆదివారం వివిధ ప్రభుత్వ శాఖల్లో కేక్‌లు కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసి 2023వ సంవత్సరానికి స్వాగతం పలికారు. కలెక్టరేట్‌లోని జిల్లా నీటియాజమాన్య సంస్థ, వ్యవసాయశాఖ, పశుసంవర్ధకశాఖ, జిల్లా ట్రెజరీ, జిల్లా సహకారశాఖ, స్టేట్ ఆడిట్, ఉద్యానశాఖ, ఫిషరీస్ తదితర వాటిల్లో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. జేడీఏ పీఎల్ వరలక్ష్మి, డ్వామా పీడీ అమరనాథరెడ్డి, పశుసంవర్ధకశాఖ జేడీ డాక్టర్ రామచంద్రయ్య, జిల్లా ట్రెజరీ డీడీ రామచంద్రరావు , ఏపీఎంఐపీ పీడీ ఉమాదేవీ, ఉద్యానశాఖ ఏడీ రామాంజనేయులు, డీసీవో ఎన్.రామాంజనేయులు, మార్కెటింగ్ శాఖ ఏడీ నారాయణ మూర్తి, మత్స్యశాఖ జేడీ శ్యామలమ్మ, కర్నూలు(విజయ) డెయిరీ డీజీఎం విజయకుమార్ తదితరులు వేడుకల్లో పాల్గొన్నారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బెల్లం మహేశ్వరరెడ్డి కలెక్టర్ పి.కోటేశ్వరరావును కలసి శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్‌కు, డీఏఏబీ చైర్మన్‌కు అభిమానులు గజమాల వేసి సత్కరించారు.

జిల్లా సహకార కేంద్రబ్యాంకులో....

జిల్లా సహకార కేంద్రబ్యాంకు చైర్ పర్సన్ దంపతులు మహాలక్ష్మి, రాజావిష్ణువర్ధన్‌రెడ్డిలకు సీఈవో రామాంజనేయులు, జీఎం శివలీల, డీజీఎంలు ఉమామహేశ్వరరెడ్డి, సునీల్‌కుమార్, నాగిరెడ్డి, ఏజీఎం శివరామకృష్ణమూర్తి, త్రినాథ్‌రెడ్డి తదితరులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2023లో రైతుల అభ్యున్నతికి పునరంకితం అవుదామని చైర్‌పర్సన్ పిలుపునిచ్చారు. జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీలో చైర్ పర్సన్ దంపతులు సీహెచ్ శిరోమణి, మద్దయ్యలకు బిజినెస్ మేనేజర్ రాజేష్, బ్రాంచ్ మేనేజర్లు, సిబ్బంది పుష్ప గుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలిపారు. కర్నూలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీరెడ్డి ప్రభాకర్ రెడ్డికి డైరెక్టర్లతో పాటు మార్కెట్ కమిటీ సెక్రటరీ గోవిందు, అసిస్టెంటు సెక్రటరీలు రహిమాన్, వెంకటేశ్వర్లు, సూపర్‌వైజర్లు శివన్న, కేశవరెడ్డి తదితరులు చైర్మన్ నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా పాణ్యం ఎమ్మెల్యే, మార్కెట్ కమిటీ గౌరవ చైర్మన్ కాటసాని రాంభూపాల్‌రెడ్డి, కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

కర్నూలు కల్చరల్: అటవీ శాఖ కర్నూలు సర్కిల్ కార్యాలయంలో ఆ శాఖ చీఫ్ కన్జర్వేటర్ పి. రామకృష్ణ, జిల్లా అటవీ శాఖ అధికారి శివశంకర్‌రెడ్డి కేక్ కట్ చేశారు. కర్నూలు రేంజర్ సూర్య చంద్రరాజు, సోషల్ ఫారెస్ట్ రేంజర్ శ్రీనివాసులు, ఫ్లైయింగ్ స్క్వాడ్ రేంజర్ సుదర్శన్, సర్కిల్ కార్యాలయం మేనేజర్ అబ్దుల్ సుభాన్, సూపరింటెండెంట్లు రామచంద్రరావు, అమానుల్లా, ఎన్‌జీవో నాయకులు నాగేంద్ర, ఇతర ఉద్యోగులు వేడుకల్లో పాల్గొన్నారు.



మేయర్ బీవై రామయ్యకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థలో సంస్థ చైర్మన్ సుబాష్ చంద్రబోస్, కార్యదర్శి ప్రకాష్ కేక్ కట్ చేశారు. వేడుకల్లో ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు గోవిందరెడ్డి, బాషా, కోశాధికారి కృష్ణారెడ్డి, ఉప గ్రంథ పాలకులు పెద్దక్క పాల్గొన్నారు.

కర్నూలు(హాస్పిటల్): జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఆదివారం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. డీఎంహెచ్‌వో డాక్టర్ బి.రామగిడ్డయ్యను కార్యాలయ ఏవో డాక్టర్ నాగప్రసాద్, సూపరింటెండెంట్ అరుణ, ఉద్యోగులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జి.నరేంద్రనాథ్‌రెడ్డికి పలువురు వైద్యులు, నర్సింగ్ సూపరింటెండెంట్ ఆశ సజని, నర్సులు, పలువురు ఉద్యోగులు, పారిశుధ్య, సెక్యూరిటీ సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

కర్నూలు (టౌన్): నూతన సంవత్సరం సందర్భంగా మున్సిపల్ సుపీరియర్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక నగరపాలక కౌన్సిల్ హాలులో నగరపాలక కమిషనర్ భార్గవ్‌తేజను పూలమాలలు ,శాలువాలతో సత్కరించారు. అసోసియేషన్ నాయకులు రామక్రిష్ణ, మేనేజర్ చిన్నరాముడులు కమిషనర్‌కు నోటు పుస్తకాలు, కంబాక్స్‌లు అందజేశారు. కార్యక్రమంలో శానిటరీ సూపర్‌వైజర్ నాగరాజు, టౌన్ ప్రాజెక్టు సూపరింటెండెంట్ మన్సూర్‌బాష, హరినాథ్, కమిషనర్ సీసీ రవికుమార్ పాల్గొన్నారు.

స్టేడియంలో..

నగరంలోని స్పోర్ట్స్ అథారిటీ ఔట్‌డోర్ స్టేడియంలో సీనియర్ హ్యాండ్ బాల్ క్రీడాకారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో రాష్ట్ర ఒలంపిక్ సంఘం సభ్యుడు రామాంజనేయులు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో అంతర్జాతీయ హ్యాండ్‌బాల్ క్రీడాకారుడు వెంకటేష్, హ్యాండ్ బాల్ స్పోర్ట్స్ కోటా ఉద్యోగులు, సీనియర్ హ్యాండ్‌బాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.



కమిషనర్‌కు పుస్తకాల బాక్స్‌లను అందజేస్తున్న మేనేజర్ చిన్నరాముడు



జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థలో..



కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో...

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో...

కర్నూలు(సెంట్రల్): కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షుడు ఎం.సుధాకరబాబు కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు పంచి పెట్టారు. కార్యక్రమంలో నాయకులు పెద్దారెడ్డి, దామోదరం రాధాకృష్ణ, బతుకన్న, సత్యరాజు, వెంకటరెడ్డి, అమరేంధర్‌రెడ్డి, బీసీ సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.



నంద్యాల ఎంపీ పోచాను సత్కరిస్తున్న దృశ్యం



మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న సెక్రటరీ గోవింద్ తదితరులు



జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీలో నూతన సంవత్సర వేడుకల్లో చైర్‌పర్సన్ తదితరులు



కలెక్టర్ కోటేశ్వరరావు, డీఏఏబీ చైర్మన్ బెల్లం మహేశ్వరరెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న అభిమానులు



అటవీ శాఖ కార్యాలయంలో ..



స్టేడియంలో కేక్ కట్ చేసి తినిపిస్తున్న రాష్ట్ర ఒలంపిక్ సంఘం సభ్యుడు రామాంజనేయులు

పెన్షన్లపై దుష్ప్రచారం చేస్తే తిరగబడతాం

● టీడీపీ నాయకులకు కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్ హెచ్చరిక

కర్నూలు(సెంట్రల్): వృద్ధులు, వికలాంగులు, వితంతువులను ఆదుకోవడానికి పెన్షన్లను అర్హులందరికీ ఇస్తుంటే కొందరు దుష్ప్రచారం చేయడం తగదని, అనవసరంగా తప్పుడు ఆరోపణలు చేస్తే తిరగబడతామని కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్ టీడీపీ నాయకులు, వారి సోషల్ మీడియా, ఎల్లో మీడియాను హెచ్చరించారు. నోరు ఉంది కదా అని అదుపు లేకుండా మాట్లాడితే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తోందన్నారు. ఆదివారం నగరంలోని ఒకటో వార్డులో ఎమ్మెల్యే పెన్షన్లను పంపిణీ చేశారు. పెరిగిన డబ్బులతో కలిపి రూ.2750లను ప్రభుత్వం సామాజిక దృక్పథంతో పేదలను ఆదుకోవడానికి పెన్షన్లను ఇస్తోందన్నారు. అయితే ఉన్న వాళ్లకు కూడా పెన్షన్లను ఇవ్వాలన్న విధంగా టీడీపీ ప్రవర్తిస్తోందని, వారి మాటలను ఎవరూ నమ్మవద్దని కోరారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వృద్ధులకు మనువడిగా, వికలాంగులు, వితంతువులకు సోదరుడిగా ఉండి అర్హులందరికీ పార్టీలు, కులాలు, మతాలు చూడకుండా పింఛన్ ఇస్తున్నారన్నారు. ప్రస్తుత సంవత్సరం రూ.2750 పెన్షన్ ఇస్తామని, వచ్చే ఏడాది 3000లకు పెన్షన్ పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ షాషావలి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



ఒకటో వార్డులో పెన్షన్లను పంపిణీ చేస్తున్న కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్

76 శాతం పెన్షన్ల పంపిణీ

కర్నూలు (టౌన్): నూతన సంవత్సరం జనవరి 1వ తేదీ ఆదివారం పెన్షన్ల పంపిణీ ఉదయం నుంచే ప్రారంభమైంది. నగరపాలక సంస్థ పరిధిలోని 52 వార్డుల పరిధిలోని 137 సచివాలయాల పరిధిలో వలంటీర్లు పెరిగిన పెన్షన్ రూ.2750ను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. నగరంలో తాజాగా కొత్త పిన్షన్లను కొలుపుకొని 34,505 మందికి మొత్తం రూ.9,60,71,000 పంపిణీ చేయాల్సి ఉంది. తొలి రోజు 26,524 మందికి(76.78 శాతం) పింఛన్ పంపిణీ చేసినట్లు నగరపాలక అధికారులు వెల్లడించారు.



విఠల్‌నగర్‌లో ఈరమ్మకు వృద్ధాప్య పెన్షన్ అందిస్తున్న వలంటీర్ మనోహర్



1వ వార్డు 3 వ సచివాలయం పరిధిలోని చిదంబరరావు వీధిలో నరసింహులుకు వృద్ధాప్య పెన్షన్ అందజేస్తున్న వలంటీర్ శివ

నేటి నుంచి పెన్షన్ పెంపు వారోత్సవాలు :

నేటి నుంచి కర్నూలు నగర పాలక సంస్థ పరిధిలో పెన్షన్ పెంపు వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. 2వ తేదీ సాయంత్రం 4 గంటలకు ఖండేరీ వీధిలోని వివేకానంద సంస్కృత పాఠశాల, 3న కలెక్టరేట్‌లో వారోత్సవాలు నిర్వహిస్తారు. 4వ తేదీ ఉదయం 10 గంటలకు అమ్మ హాస్పిటల్ వద్ద ఉన్న గఫూర్ నగర్‌లో, సాయంత్రం 4 గంటలకు కుమ్మరి వీధిలోని రాంబొట్ల దేవాలయం, 5వ తేదీ ఉదయం 10 గంటలకు శరీన్‌నగర్ పార్కు, సాయంత్రం 4 గంటలకు ఉస్మానియా కళాశాల వద్ద ఉన్న షాదీఖానా గుమ్మజ్ వద్ద, 6వ తేదీ ఉదయం 10 గంటలకు వీకర్ సెక్షన్ కాలనీ నీళ్ల ట్యాంకు వద్ద ఉన్న ఎంపీపీ పాఠశాల ప్రాంగణంలో, సాయంత్రం 4 గంటలకు రామలింగేశ్వర్ నగర్ మున్సిపల్ పార్కు వద్ద, 7వ తేదీన ఉదయం 10 గంటలకు స్టాంటన్‌పురం సచివాలయం, సాయంత్రం 4 గంటలకు చాణక్యపురి కాలనీలోని కుడా ఆఫీస్ ప్రాంగణంలో పెన్షన్ల పెంపు వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు నగరా పాలక అధికారులు వెల్లడించారు.

బీసీలు రాజకీయంగా ముందడుగు వేయాలి

కర్నూలు(అర్బన్): నూతన సంవత్సరంలో జిల్లాలోని బీసీలు రాజకీయంగా మరింత ముందడుగు వేయాలని బీసీ నేతలు కోరారు. ఆదివారం 2023 నూతన సంవత్సరం పురస్కరించుకొని స్థానిక బీసీ భవన్‌లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం సుభాష్ చంద్రబోస్, వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం రాష్ట్ర కార్యదర్శి దేవపూజ ధనుంజయ ఆచారి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సీహెచ్ మద్దయ్య కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు రాజకీయంగా పెద్దపీట వేసిందన్నారు. బీసీలు మరింత సంఘటితంగా ఉంటూ రాజకీయంగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు బత్తుల లక్ష్మీకాంతయ్య, పార్వతమ్మ, శ్రీనివాసనాయుడు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

కర్నూలు కల్చరల్: అటవీ శాఖ ఉద్యోగుల సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆ శాఖ చీఫ్ కన్జర్వేటర్ పి.రామకృష్ణ, జిల్లా అధికారి శివశంకర్‌రెడ్డి, ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావులు ఆదివారం ఆ శాఖ కర్నూలు సర్కిల్ కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో కర్నూలు రేంజర్, సోషల్ ఫారెస్ట్, ఫ్లైంగ్ స్క్వాడ్ రేంజర్లు సూర్య చంద్రరాజు తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు సిటీ: ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని ఆదివారం ఆ సంఘం కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు జి.హృదయరాజు చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు కమలాకరరావు, జిల్లా అధ్యక్షులు ఇస్మాయిల్, మారియానందం, జిల్లా సబ్ కమిటీ సభ్యులు పి.వి శేషయ్య, శేషాచలం, జనార్దన్ రెడ్డి, సుబ్రమణ్య శర్మ, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ నాయకులను గెలిపించాలి

కర్నూలు సిటీ: ఈ ఏడాది మార్చి నెలలో జరుగనున్న పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉద్యమ నాయకులను గెలిపించాలని ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిమ్మన్న అన్నారు. ఆదివారం సలాంఖాన్ భవనంలో నిర్వహించిన ఆ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఎన్నికల్లో అభ్యర్థుల అనుభవాన్ని బేరీజు వేసుకొని ఓటు వేయాలని, ఎస్టీయూ అభ్యర్థిగా ప్రస్తుత ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డిని నిర్ణయించామన్నారు. అదేవిధంగా 20 ఏళ్లుగా రాయలసీమ ప్రాంతాల్లో అనేక సామాజిక ఉద్యమాలలో పని చేస్తున్న పోతుల నాగరాజును పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపించాలన్నారు. ఆ తరువాత ఎస్టీయూ భవనంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గోకారి, టి.కె జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు కమీషన్ ఏజెంట్ల లైసెన్స్ సస్పెన్షన్

కర్నూలు(అగ్రికల్చర్): కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులను దగా చేసిన ఇద్దరు కమీషన్ ఏజెంట్ల లైసెన్స్‌లను వారం రోజుల పాటు సస్పెండ్ చేయడంతో పాటు జరిమానా విధిస్తూ సెక్రటరీ గోవిందు ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 31న కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డులో తుగ్గలి మండలం చెన్నంపల్లి గ్రామానికి చెందిన నారాయణ లలితాదేవి ట్రేడర్స్, కమీషన్ ఏజెంటు దగ్గర కందులు, రాకేష్ ట్రేడింగ్ కంపెనీ కమీషన్ ఏజెంటు దగ్గర ఆముదాలు అమ్మకానికి పెట్టారు. వ్యాపారులు ఈ-నామ్‌లో కొనుగోలు చేశారు. ఇద్దరు కమీషన్ ఏజెంట్లు హమాలీ చార్జీల కింద వసూలు చేయాల్సిన మొత్తం కంటే ఎక్కువగా వసూలు చేశారు. దీనిపై రైతు నారాయణ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. దీనిపై పాలకవర్గం చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు సెక్రటరీ గోవిందు విచారణ జరిపించారు. విచారణలో రైతును దగా చేసినట్లు తేలింది. దీంతో కమీషన్ ఏజెంటుల లైసెన్స్‌ను ఈ నెల 2వ తేదీ నుంచి 8వ తేదీ వరకు సస్పెండ్ చేయడంతో పాటు రూ.5000 ప్రకారం జరిమానా విధించారు. సంబంధిత రైతుకు దగా చేసిన మొత్తానికి రెట్టింపు చెల్లించే విధంగా ఆదేశాలు జారీ చేశారు.

సాక్షి సినిమాలు

ఎస్‌వీసీ కాంప్లెక్స్ :అవతార్ ది వే ఆఫ్ వాటర్, 18 పేజెస్, ఎస్5 నో ఎగ్జిట్, టాప్ గేర్, ధమాకా
వీ మెగా ఆనంద్ సినీ కాంప్లెక్ : 18 పేజెస్, ధమాకా, టాప్ గేర్, రాజయోగం (2022), కొర మీను
వెంకటేష్ సినీ కాంప్లెక్స్ : అవతార్ ది వే ఆఫ్ వాటర్, ధమాకా, 18 పేజెస్, కుషి
ఐనాక్స్ : అవతార్ ది వే ఆఫ్ వాటర్
భరత్ కాంప్లెక్స్ : నువ్వే నాప్రాణం, ఎస్5 నో ఎగ్జిట్, కుషి
రాజ్ : ధమాకా
శ్రీరామ : కుషి, **విజయ** : ధమాకా